తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి  వికారాబాద్

పేజీలు : 05 | బుధవారం

31 డిసెంబర్ 2025

Follow :

# సంపద నెక్స్ట్ జెన్ వెంచర్ అక్రమాల పుట్ట

- గ్రామపంచాయతీ అంటే లెక్కలేదా?
- అనుమతులు లేవు.. పంచాయతీకి భూమి ఇవ్వలేదు..
- నోటీసులిచ్చినా బేఖాతరు చేస్తున్న యాజమాన్యం!



**కొందుర్గు (జనంసాక్షి)**

నియమ నిబంధనలు గాలికొదిలేసి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కొందుర్గు గ్రామ పంచాయతీ పరిధిలో 'సంపద నెక్స్ట్ జెన్' అనే వెంచర్ అక్రమంగా వెలుస్తోంది. రియల్ ఎస్టేట్ నిబంధనలను తుంగలో తొక్కి, గ్రామ పంచాయతీ అధికారులను ఏమాత్రం లెక్కచేయకుండా ఈ వెంచర్ పనులు సాగిస్తుండటం స్థానికంగా చర్చనీయాంశమైంది.

**నిబంధనల ఉల్లంఘనలే లక్ష్యంగా వెంచర్ పనులు**

సాధారణంగా ఏ వెంచర్ ఏర్పాటు చేసినా ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 శాతం భూమిని గ్రామ పంచాయతీకి కేటాయించాలి మరియు 15 శాతం ప్లాట్లను పంచాయతీకి మార్టిగేజ్ (తణఖా) చేయాలి. కానీ 'సంపద నెక్స్ట్ జెన్' యాజమాన్యం ఈ నిబంధనలను పూర్తిగా విస్మరించింది. హెచ్ఎండీఏ నుండి అనుమతులు తెచ్చుకున్నామని బుకాయిస్తూ స్థానిక పంచాయతీకి చెల్లించాల్సిన ఫీజులు, కేటాయించాల్సిన భూమి విషయంలో మొండిగా వ్యవహరిస్తోంది.

**అధికారులకు స్పందించని యాజమాన్యం**

పంచాయతీ కార్యదర్శి ఈ వెంచర్ అక్రమాలపై గ్రామ పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా, వెంచర్ యాజమాన్యాన్ని అనుమతులు లేకుండా పనులు ప్రారంభించవద్దని పలు మార్లు హెచ్చరించిన కనీసం స్పందించడం లేదని మొండిగా పనులు చేస్తున్నారని తెలిపారు. అధికారుల ప్రశ్నలకు సమాధానం




ఇవ్వకుండా, నిబంధనల ప్రకారం డాక్యుమెంట్లు సమర్పించకుండా పనులు కొనసాగిస్తుండటం వారి 'బరితెగింపు'కు నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, స్థానిక పంచాయతీకి భూమి కేటాయించకుండా నిర్మిస్తున్న ఇలాంటి వెంచర్లలో ప్లాట్లు కొంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. హెచ్ఎండీఏ పేరు చెప్పి మభ్యపెడుతున్న యాజమాన్యాల పట్ల కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.



**నోటీసులు ఇచ్చాం : ఎండివో**

ఇదే విషయమై మండల పరిషత్ అధికారిని (ఎండివో) వివరణ కోరగా.. సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు వెంచర్‌కు ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేవని, అందుకే వారికి ఇప్పటికే నోటీసులు జారీ చేశామని అధికారి స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా సాగిస్తున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.




## మోమిన్‌పేట్‌లో తోకముడిచిన ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం

- ప్రజాభిప్రాయ సేకరణలో తీవ్రంగా వ్యతిరేకించిన స్థానికులు
- ఇక్కడినుంచి వెళ్లిపోతామని యాజమాన్యం ప్రకటన
- ఆనందం వ్యక్తం చేసిన రైతులు
- జనంసాక్షికి కృతజ్ఞతలు చెప్పిన శాస్త్రవేత్తలు, జేఏసీ నాయకులు

మెయిన్‌లో..



## వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుత్బుల్లాపూర్‌లో కిటకిటలాడిన దేవాలయాలు

**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి)** : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని దేవాలయాలను నిర్వాహకులు విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు దేవాలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్యంగా మహిళ ఉదయం వేకువ జాము నుండే ఆలయాలను సందర్శించుకుని పూజలు నిర్వహించారు.



**వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి రోజున తాను జగద్గిరిగుట్ట కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రావడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, ఆలయ ఈవో కృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పన్నీరు గణేష్ రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అంజన్న, కిరణ్ చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేరెడ్‌మెట్ పిఎస్ పరిధిలో తగ్గిన నేరాలు

**పెరిగిన రోడ్డు ప్రమాదాలు**

**వార్షిక నేర నివేదికను వెల్లడించిన సీఐ**

**మల్కాజిగిరి డిసెంబర్ 30(జనంసాక్షి)**




నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరంతో పోలిస్తే 2025లో క్రైమ్ రేటు గణనీయంగా తగ్గిందని ఏడాది కాలపు నేర వివరాలను సీఐ సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల నిరంతర నిఘా, ప్రజల సహకారంతో పలు విభాగాల్లో నేరాలు తగ్గుముఖం పట్టాయని ఆయన పేర్కొన్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం నేరాల శాతం తగ్గింది.మర్డర్ కేసులు 80శాతం రేప్ కేసులు 55.5 కిడ్నాప్ కేసులు 50 శాతం దొంగతనాలు28.5 శాతం తగ్గగా చోరీ జరిగిన కేసుల్లో 76 శాతం రికవరీ చేశామని అన్నారు.

సైబర్ క్రైమ్ 29 శాతం తగ్గిందని,ఛీటింగ్ కేసులు 17 శాతం తగ్గాయని తెలిపారు.కొన్ని విభాగాల్లో నేరాల సంఖ్య పెరగడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు 12.6 శాతం పెరిగాయి.ఈ-పెట్టీ కేసులు 54.8 శాతం ఆత్మహత్యలు 11.3 శాతం పెరిగాయని,మిస్సింగ్ కేసులు 3.5 శాతం నమోదయ్యాయ తెలిపారు.సైబర్ నేరగాళ్ల బారిన పడిన 220 మంది బాధితులకు పోలీసులు సత్వరమే స్పందించి సుమారు 50 లక్షల నగదును రీఫండ్ చేయించారు. అలాగే, ఈ ఏడాది ఒక హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు పడేలా ప్రాసిక్యూషన్‌ను పకడ్బందీగా నిర్వహించినట్లు సందీప్ కుమార్ తెలిపారు. నేర చరిత్ర కలిగిన 105 మందిని ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది దసరా, దీపావళి, రంజాన్, క్రిస్మస్ వంటి అన్ని పండుగలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకున్నారని, అందుకు సహకరించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రానున్న నూతన సంవత్సర వేడుకల కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు.ప్రజలు బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకోవాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపి నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉప్పల్లో రోడ్డు ప్రమాదం



**ఉప్పల్ డిసెంబర్ 30 (జనంసాక్షి):** ఉప్పల్ ఆర్టీవో ఏవో కేవీ కృష్ణారావుకు రోడ్డు ప్రమాదం. ఉప్పల్ ఆర్టీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న కేవీ కృష్ణారావుకు ఉప్పల్ రాజలక్ష్మి థియేటర్ సమీపంలో మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కేవీ కృష్ణారావును వెంటనే 108 అంబులెన్స్ ద్వారా కామినేని ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సమాచారం ప్రకారం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం



**ఉప్పల్ డిసెంబర్ 30 (జనంసాక్షి):** మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మావతి కాలనీలో, 32 ఏళ్ల మహిళా కానిస్టేబుల్ ప్రమీల మూడు అంతస్తుల భవనం పైనుంచి దూకి ఆత్మహ త్యాయత్నం చేసుకున్నారు. కుటుంబ సమస్యల కారణంగానే ఈ ఘాతు కానికి ఒడిగట్టినట్లు స్థానికులు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఓ ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నారు, తీవ్ర గాయాలైనట్లు సమాచారం. 2020 బ్యాచ్కు చెందిన ప్రమీల నాచారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. ఆమె భర్త బాలాజీ నాయక్, ఇద్దరు పిల్లలతో కలిసి స్థానికంగా నివాసం ఉంటున్నారు.

## వి ఎస్ ఆర్ కాంచీపురం స్కిల్స్

### ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఉప్పల్ డిసెంబర్ 30 (జనంసాక్షి):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం హబ్సిగూడ ప్రాంతంలో ప్రారంభమైన వివిఎస్ఆర్ కాంచీపురం లక్ష్మీ వరాహి సిల్క్స్ - ఎక్స్‌క్లూజివ్ వెడ్డింగ్ ఫ్యాన్సీ సారీస్ షోరూమ్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంప్రదాయ హస్తకళలు, చేనేత వస్త్రాలను ప్రోత్సహించే ఇలాంటి వ్యాపార సంస్థలు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా కాంచీపురం సిల్క్స్ వంటి నాణ్యమైన వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. షోరూమ్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందిస్తూ, వ్యాపార రంగంలో మరింత పురోగతి సాధించి కస్టమర్ల విశ్వాసాన్ని పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో షోరూమ్ నిర్వాహకులు శ్రీకాంత్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగ్ సర్కిల్ నూతన డిసికి బీజేపీ శుభాకాంక్షలు

**రాజేంద్రనగర్,డిసెంబర్ 30 (జనంసాక్షి):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్-45 నూతన డిప్యూటీ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణమోహన్ రెడ్డి ని టి. అంజన్ కుమార్ గౌడ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి నార్సింగి మణికొండ బిజెపి నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పమొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ నార్సింగి అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, నగేష్, బీరప్ప, బిక్షపతి యాదవ్, సిద్ధప్ప శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్దెమర్రి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

**శామీర్ పేట్, డిసెంబర్ 30 (జనంసాక్షి):** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని ఉద్దెమర్రి గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనంతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ,జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివన్నగారి ఆంజనేయులు ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్టీఏ సభ్యులు జైపాల్ రెడ్డిలు పాల్గొని ఉత్తర ద్వార మార్గం ద్వారా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరి వెంకటగిరి ప్రసాద్ ,ధర్మకర్తలు బూడిద రవీందర్ గౌడ్,సామల రాజిరెడ్డి,ఆకుల నరేష్,బురిగల్ల రమేష్,త్రిగుళ్ల వెంకటేష్ శర్మలు స్వామివారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. వైకుంఠ ఏకాదశి పర్వదినం నాడు ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం వల్ల అత్యంత పుణ్యఫలదాయకమని భావిస్తున్నామని,ప్రజలకు శాంతి, సౌభాగ్యం,సుఖసంతోషాలు కలగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సంస్కృతిని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ



చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి , మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ,మున్సిపల్ మరియు డివిజన్ స్థాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,అనుబంధ సంఘాల అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలియాబాద్‌లోని రత్నాలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించు కోవడం జరిగింది. దేవరయాంజాల్ శ్రీ సీతా రామ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యకు పరిష్కారంతో మాజీ డిప్యూటీ మేయర్‌కు సన్మానం



**రాజేంద్రనగర్,డిసెంబర్ 30 (జనంసాక్షి):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇంద్ర నగర్ కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి సొంత నిధులతో మంచి నీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీ వాసుల దీర్ఘకాలిక దాహార్తి తీరింది. ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం కాలనీ వాసులు రాజేందర్ రెడ్డిని శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశితో పోటెత్తిన భక్తులు



**రాజేంద్రనగర్, డిసెంబర్30 (జనంసాక్షి):** వైకుంఠ ఏకాదశి పురస్కరిం చుకొని అతి ప్రాచీనమైన లాల్ దర్వాజా వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. దేవాలయ అధ్యక్షుడు లెనిన్ బాబు ఆధ్వర్యంలో రంగు రంగుల పుష్పాలు,విద్యుత్ దీపాలు విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు హరి నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సంద ర్భంగా దేవాలయానికి ప్రముఖులతో పాటు ఛత్రినాక ఇన్స్పెక్టర్ కె.ఎన్ ప్రసాద్ వర్మ, డి.ఐ గోపాల్ రావు ఎస్సైలు ప్రేమ్ కుమార్ స్వప్న పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



పవిత్రమైన శ్రీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉప్పల్ పరిధిలోని అన్ని ఆలయాల్లో భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి.

## శివపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ మంజూరుకు తహసిల్దార్‌కు వినతి

**రాజేంద్రనగర్, డిసెంబర్ 30 (జనంసాక్షి):** మణికొండ డివిజన్‌లోని శివపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని సర్వే చేసి మంజూరు చేయాల నిమణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డి మంగళవారం గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కు గత మున్సిపాలిటీ అధికారులు 2025 నవంబర్‌లో ఇచ్చిన అనుమతి పత్రం కాపీని తాజాగా ఆయన స్థానిక కాలనీ వాసులు, నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవా సుల దీర్ఘకాలిక అవసరమైన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఇది కీలక ముంద డుగుగా ప్రజా అవసరాలను తీరుస్తుందని ఆయన ఎమ్మార్వోకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివపురి కాలనీ అధ్యక్షులు దేవేందర్, మధువోర్స్, రవికాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, సి.బీరప్ప, బి.శివకుమార్, కిషోర్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.



## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**కేశంపేట, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని రామాలయంలో భక్తులు, మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మార్మోగింది. గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి ఆలయంలో మూలవిరాట్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వెంకటేశ్వర శర్మ, వార్డు సభ్యులు గుత్తి చంద్రయ్య, చాపల కృష్ణమ్మ , మాజీ సర్పంచ్ కృష్ణవేణి రంగయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, నాంపల్లి బాలస్వామి , గుత్తి శేఖర్, యాదగిరి రెడ్డి , మురళి, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీరాములు, శివ, రజిత,పావని, స్వాతి, పాల్గొన్నారు.



# భద్రేశ్వర ఆలయ దుకాణ సముదాయంత్వరలో ప్రారంభం

**ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్, సభ్యులు దుకాణదారులు**

**తాండూరు డిసెంబర్ 30(జనంసాక్షి):** భద్రేశ్వర ఆలయ దుకాణ సముదాయం నూతన కాప్లక్స్ త్వరలో ప్రాంరంభిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ పేర్కొన్నారు. తాండూరు పట్టణ నడి ఒడ్డున శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి ఆలయం కోలుదిరీ ఉంది. ఈ సందర్భంగా నూతన దుకాణ సముదాయం సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ మాట్లాడుతూ దేవాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ,తనకు చైర్మన్ పదవిగా బాధ్యతలు అవకాశం కల్పించారు.ఆనాటి నుంచి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, వీరశైవ సమాజం సభ్యులు, తాండూరులో పలువురి ప్రముఖుల సూచనలు తీసుకుంటూ ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహాయసహాకరలు, సూచనలు చైర్మన్ గా నాకు, మా కమిటీ సభ్యులకు వేయ్యి ఏనుగుల బలం లభించనట్టు అయిందన్నారు.. దీనితో భద్రప్ప ఆలయం సాక్షిగా జరుగుతున్న అభివృద్ధికి ఆటంకాలు కల్గించాలని ఎన్ని దృష్ట శక్తులు అడ్డుపడిన గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మంది సమాజం సభ్యుల కోరిక మేరకు దాసోహం నిర్మాణం చేపట్టి పూర్తి చేశామన్నారు. దాసోహం పూర్తి అయినా వెంటనే తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ పూర్తి సలహా సూచనలతో పురతనమైన షాపింగ్ కాంప్లెక్స్ శిధిల వ్యవస్థలో ఉందని గుర్తించి దుకాణదారులు ఇష్టపూర్వకంగా నూతన కాంప్లెక్స్ నిర్మాణనికి అంగీకరించడంతో వీరశైవ సమాజం సభ్యుల సూచనలు,



సలహాలతో పూర్తిగా దేవదాయ శాఖ నిబంధనలతో అధికారుల పరివేక్షణలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభించడం జరిగిందన్నారు .దుకాణదారులు, అధికారులు, తాండూర్ ప్రజలందరూ పూర్తి సహాయ సహాకరాలు అందిం చడంతో అతి తక్కువ సమయంలోనే కాంప్లెక్స్ నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి.అతి త్వరలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కాంప్లెక్స్ సముదాయంను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఈ అభివృద్ధి పనులను రాజకీయంగా కొంత మంది ఓర్చుకోలేకపోతున్నారని,అభివృద్ధి ని అడ్డుకోవాడానికి రోజుకో అబద్దాపు ప్రచారాలు తెర లెప్పడం వెనుక కుట్రలు దాగి ఉన్నాయని,ప్రజలందరూ ఈ కుట్ర రాజకీయలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికీ ప్రజలే బుద్ది చెబుతారని, ఆలయ కమిటిగా ఆలయ అభివృద్దే మా ఎజెండా గా పని చేస్తామని అన్నారు.

# కోటి పుణ్యాల సాటి వైకుంఠ ఏకాదశి

- మాజీ హెూంమంత్రీ. సబితా ఇంద్రారెడ్డి
- ప్రజలలో భక్తి పెంపొందించుకోవాలి
- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- కనకమామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు
- దర్శనం కోసం గంటల తరబడి బారులు తీరి స్వామివారిని దర్శించుకున్న భక్తుల



**మొయినాబాద్ డిసెంబర్ 30(జనంసాక్షి):** కోటి ఏకాదశిలతో సమానమైన విశిష్ట వైకుంఠ ఏకాదశి అని మాజీ హెూం మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు మంగళవారము వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని మండల పరిధిలోని కనకమామిడి వెంకటేశ్వర స్వామిని టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె వెంకటేశ్వర స్వామి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటి పుణ్యాల సాటి వైకుంఠ ఏకాదశి అని అన్నారు కోటి ఏకాదశి లతో సమానమైన ఈ విశిష్ట వైకుంఠ ఏకాదశి మార్గశిర శుద్ధ ఏకాదశి రోజు సంవత్సరానికి ఒక రోజు వస్తు ందని తెలిపారు ఉత్తర వైకుంఠ ద్వారం ద్వారా దేవతలు సైతం దర్శనం చేసుకుంటారని అన్నారు ముక్కోటి దేవతలతో కలిసి శ్రీ మహా విష్ణువు దర్శనమిచ్చే పర్వదినాన భగవంతుడి కరుణ కటక్షాలు అందరి పైన ఉండాలని ఆ దేవుండ్లు ప్రార్థించిన రోజు అని పేర్కొన్నారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. మంజుల రవి యాదవ్ మాజీమహిళా అధ్యక్షురాలు దా రెడ్డి శోభా వెంకటరెడ్డి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి దివ్య మురళీధర్ రెడ్డి గణేష్ రెడ్డి బల్వంత్ రెడ్డి కంటిక రమేష్ నాయకులు కొత్త నరసింహారెడ్డి నరోత్తం రెడ్డి రవి యాదవ్ అంజయ్య గౌడ్ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సనాతన ధర్మాన్ని అందరూ పాటించాలి.. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.**

దేశంలో భక్తి భావన ప్రజలలో ఎంతో అభివృద్ధి చెందుతుందని సనాతన ధర్మంను ప్రజలు పాటించినప్పుడే ప్రజలలో ప్రశాంతత మనశ్శాంతి కలుగుతూ క్రమశిక్షణతో అందరూ ఉంటారని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు



మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా కనకమామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కేసురత్నం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చనువల్లి ప్రభాకర్ రెడ్డి నాయకులు గణేష్ గుండె మెయిన్ రెడ్డి. శివ బిజెపి మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**వైకుంఠ దర్శనానికి బారులు తీరిన భక్తులు.....**

మండల పరిధిలోని కనకమామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు వేలాదిమంది తరలిరావడంతో కనకమామిడి వెంకటేశ్వర స్వామి నామస్మరణతో మారం అయింది ఎక్కడ చూసినా భక్త జన సందోహం కనిపించడంతో భక్తులు కనుక మామిడి గుట్టపై బారులు తీరి గంటల తరబడి నిలుచుండి స్వామి వారిని దర్శించుకున్నారు వైకుంఠ ఏకాదశి పర్వదినం మంగళవారము జంట నగరాలతో పాటు ఆయా జిల్లాల నుంచి ఆయా ప్రాంతాలనుంచి భక్తులు వేలాదిమంది తరలివచ్చి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు దీంతో ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు విచ్చేసిన భక్తులకు దైవ దర్శనంతో పాటు తీర్థప్రసాదాలు లడ్డూలు పంపిణీ చేశారు అనంతరం పక్కనే భక్తులందరికీ వనభోజనాలను ఏర్పాటు చేయడంతో భక్తులు దైవ దర్శనంతో పాటు వనభోజనంలో పాల్గొని వైకుంఠ దర్శనం చాలా ఆదర్శంగా దర్శించుకోవడం జరిగిందని పలువురు భక్తులు పేర్కొన్నారు. శుద్ధ ఏకాదశి మంగళవారం వైకుంఠ ఏకాదశి కావడంతో సుప్రభాతంతో ప్రారంభమైన వైకుంఠ ద్వారం ఉత్తర ద్వార దర్శనం ప్రముఖులచే భగవద్గీత పారాయణం విష్ణు సహస్రనామ పారాయణం హనుమాన్ చాలిస్ దజారోవనం దేవత ద్వాసనం కార్యక్రమాలు ఆలయంలో నిర్వహించారు.

**వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భారీగా బందోబస్తు....**

మండల పరిధిలోని కనకమామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని భారీ బందోబస్తు నిర్వహించడం జరిగిందని మైనాబాద్ పవన్ కుమార్ రెడ్డి అన్నారు ఉదయం ఐదు గంటల నుంచి వైకుంఠ ఏకాదశి దర్శనం భక్తులకు పూజారులు దర్శించడంతో పోలీసులతో ఏర్పాట్లను పరిశీలిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా నిర్వహించామని తెలిపారు వేలాది మంది భక్తులు రావడంతో భక్తులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లో భక్తులను దైవదర్శనానికి ఏర్పాట్లు చేసిన ప్రవేశం నుంచి పంపించడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు నరసింహారావు వెంకట్ పల్లి సిబ్బంది పాల్గొన్నారు.

## మణికొండలో దోమల నివారణపై డిసీకి ఫెడరేషన్ వినతి



**రాజేంద్రనగర్, డిసెంబర్ 30 (జనంసాక్షి):** మణికొండలోని అన్ని కాల నీల ప్రతినిధులు కొత్తగా నియమితులైన జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డిని కలిసి, కాలనీల్లో తీవ్రంగా ఉన్న దోమల బెడదపై చర్చించారు. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ అధ్యక్షుడు వంశీ సమన్వయంతో జరిగిన ఈ సమావేశంలో, నెక్నాంపూర్ నుంచి డ్రైనేజీ ప్రవాహాన్ని మళ్లించినట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. దోమల పెంప కానికి కారణమవుతున్న ప్రాంతాల్లో ఎండిన నీటి హైసింత్‌ను తొలగిం చాలని, పరిస్థితి పూర్తిగా మెరుగుపడే వరకు లార్విసైడ్ (ఫ్లోరాసైడ్)ను నిరంతరం వినియోగించాలని ఫెడరేషన్ ప్రతినిధులు కోరారు. ఈ చర్యలతో దోమల సమస్య గణనీయంగా తగ్గుతుందని డిప్యూటీ కమి షనర్ హామీ ఇచ్చారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆమోదిత పౌర పనుల అమలులో జాప్యం, కాలనీల్లో ఉన్న ఆక్రమణల తొలగింపు అంశాలపై కూడా ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఫెడరే షన్ ఉపాధ్యక్షులు ప్రవీణ, గోవర్ధన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు కృష్ణ కుమార్, వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శంకర్ దేవ్, కిరణ్‌తో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అంగవైకల్య వివాహ ప్రోత్సాహక పథకానికి దరఖాస్తుల గడువు

**రూ.లక్ష ఆర్థిక సహాయం పొందే అవకాశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (జనంసాక్షి):** అంగవైకల్యంతో ఉన్న వివాహితులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. అంగవైకల్యంతో ఉన్న ఇద్ద రు వ్యక్తులు వివాహం చేసుకున్నా, లేదా అంగవైకల్యంతో ఉన్న వ్యక్తిని అంగవైకల్యం లేని వ్యక్తి వివాహం చేసుకున్నా వివాహ ప్రోత్సాహక పురస్కార పథకం కింద రూ. 1,00,000 (లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. ఈ పథకానికి అర్హులైన లబ్ధిదారులు ఈ-పాస్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులకు నేరుగా ఆర్థిక సహాయం మంజూరు చేయ నున్నట్లు వెల్లడించారు.

**దరఖాస్తుల చివరి తేదీ : 31 డిసెంబర్ 2025.అర్హులైన లబ్ధిదారులు గడువు లోపు**

https://epass.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని అంగవైకల్యంతో ఉన్న అర్హులైన సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారులు కోరారు.

## శ్రీవారి సేవలో పట్నం మహేందర్ రెడ్డి కుటుంబం

**తాండూరు డిసెంబర్ 30(జనంసాక్షి):** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమల లో మంగళవారం తెల్లవారుజామున శ్రీవారిని తెలంగాణ శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి,పట్నం సునీతమ్మ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో కొలువుదీరిన శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజు శ్రీవారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని వెల్లడించారు. తెలంగాణ ప్రాంత ప్రజలు ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తాండూర్ ప్రాంత ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అక్కడి ఆలయ అర్చకులు వేదమంత్రాలు పటిస్తూ తలపెట్టిన కార్యక్రమాల్లో విజయం చేకూర్చాలని ఆశీర్వదిస్తూ తీర్థప్రసాదాలు అందజేశారు. మహేందర్ రెడ్డి తో వియ్యంకులు రమణారెడ్డి ఆయనతో ఉన్నారు.



# తెలంగాణ ప్రజలకు మోదీ కానుక..!!

### వికారాబాద్ జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ సారా జగన్..!!

**నవాబుపేట్, డిసెంబర్ 30 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి భారతీయ జనతా పార్టీ పేద పేదలకు అందిస్తున్న నూతన సంవత్సర కానుకగా మంగళ వారం వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయ కుడు సారా జగన్ మాట్లాడుతూ.... ఐపీఎల్ కిసాన్ నిధి సాయం రూ.6,000 నుంచి రూ.10 ,000కి పెంపు..!! కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం కోట్లాది రైతులకు లబ్ధి..!! బీజేపీ జిల్లా నాయకులు సారా జగన్ నవాబుపేట్ దేశంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం మరోసారి శుభవార్త అందించిం ది. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ( కిసాన్సిసాన్) పథకం కింద రైతులకు అందిస్తున్న వార్షిక ఆర్థిక సాయాన్ని రూ.6,000 నుంచి రూ.10,000కు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పెంపుతో దేశవ్యాప్తంగా



కోట్లాది చిన్న, సన్నకారు రైతులకు ప్రత్యక్షంగా లాభం చేకూరనుంది.ఇప్పటివరకు ఈ పథకం కింద అర్హులైన రైతులకు సంవత్సరానికి మూడు విడతలుగా రూ.6,000ను నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజా నిర్ణయం ప్రకారం ఇకపై రైతులకు సంవత్సరానికి రూ.10,000ను మూడు లేదా నాలుగు విడతలు గా అందించనున్నారుపెరుగుతున్న సాగు ఖర్చులు, ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రైతులే దేశానికి అన్నదాతలు. వారి ఆదాయం పెరగడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పిఎం కిసాన్ నిధి పెంపు రైతుల ఆర్థిక స్థిరత్వానికి దోహదపడు తుంది" అని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో రైతు లపై ఉన్న అప్పుల భారం కొంతవరకు తగ్గుతుందని, వ్యవసాయ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా వర్షాధార ప్రాంతాల్లోని రైతులకు ఈ పెంపు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. పి ఎం కిసాన్ నిధి పథకం 2019లో ప్రారంభమైనప్ప టి నుంచి రైతులకు ప్రత్యక్ష నగదు సాయం అందించే అత్యంత విజయవంతమైన పథకాలలో ఒకటిగా నిలిచింది.

మరోసారి స్పష్టమైందని వ్యవసాయ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి..

# కొత్త డీసీ కృష్ణమోహన్ రెడ్డిని

### కలిసిన కాంగ్రెస్ నాయకులు



**రాజేంద్రనగర్,డిసెంబర్ 30 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు నూత నంగా బాధ్యతలు స్వీకరించిన నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమో హన్ రెడ్డిని మాజీ మున్సిపల్ అధ్యక్షుడు మేరు జితేందర్ స్థానిక నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనసాగుతున్న అభివృద్ధి పనులకు మద్దతు ఇవ్వడంతో పాటు, కొత్త అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై చర్చించారు. అలాగే నెక్నాంపూర్ ప్రాంతంలో తీవ్రంగా ఉన్న దోమల సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. నెక్నాంపూర్ చెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా శాశ్వత పరిష్కారంగా డ్రైనేజీ మళ్లింపు పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ప్రస్తుతం నార్సింగి నుండి కూడా చెరువులోకి డ్రైనేజీ నీరు వస్తోందని వివరించారు. ఈ విషయంపై స్పందించిన డీసీ కృష్ణమోహన్ రెడ్డి వెంటనే సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు ఫోన్ చేసి, నార్సింగి నుండి వచ్చే డ్రైనేజీని మళ్లించేందుకు అవసరమైన అనుమతులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పూర్తి స్థాయిలో డ్రైనేజీ మళ్లింపు జరిగితే, భవిష్యత్తులో నెక్నాంపూర్ చెరువులోకి డ్రైనేజీ నీరు ప్రవేశించదని ఆయన హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు యాలాల నరేష్, కిరణ్, ముత్యాలు, తాజుద్దీన్, సావిత్రి, ఇందిరమ్మ, ప్రభావతి, శివ గంగ మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

# పెద్ద చెరువులో వ్యక్తి మృతదేహం లభ్యం

**శామీర్ పేట, డిసెంబర్ 30 (జనంసాక్షి):** శామీర్ పేట పెద్ద చెరువులో వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా, గజ్వేల్ కు చెందిన సర్వ చిరంజీవి(45) ఇంటర్నెట్ షాప్ నిర్వహిస్తూ కుటుంబ సభ్యులతో జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 24న గోవా కు వెళ్తున్నానని తన భార్యకు చెప్పి గజ్వేల్ లోని తన ఇంటి నుంచి వెళ్లాడు. ఈనెల 27న చిరంజీవి మొబైల్ నంబర్‌కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో అతని ఆచూకీ కోసం వెతికినప్పటికీ సమాచారం లభించలేదు. దీంతో ఈనెల 27న గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. 30న మధ్యాహ్నం స్థానికులు శామీర్ పేట పెద్ద చెరువులో వ్యక్తి మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసు లు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. శామీర్ పేట పోలీసులు ఈ విషయాన్ని చిరంజీవి అల్లుడు అయిన మహంకాళి ఉదయ్ కుమార్‌కు సమాచారం అందించారు. అతను సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా, మృతదేహం తన మామ అయిన సర్వ చిరంజీవిదిగా గుర్తించా డు. కాగా ఆర్థిక కారణాలు, ఇతర కారణాల వల్ల మనస్తాపానికి గురై మృతి చెందివుండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ

**శామీర్ పేట, డిసెంబర్ 30 (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ



ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద శామీర్ పేటలోని టెన్నిస్ కోర్ట్ నిర్వాహకులు సత్య రాము - పూన్ గుతలి దంపతులు ( చెన్నై) ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా శామీర్ పేటకు చెందిన దూదల బాల్ రాజు గౌడ్ - మణెమ్మ దంపతులు, బండి బాల్ రాజు గౌడ్- మహేశ్వరి దంపతులు అన్నదా నానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# వేలాది కళ్ళల్లో వెలుగులు నింపుతున్న ఐక్యత పౌండేషన్ సేవలు

- పేద కుటుంబాలకు పెద్ద కొడుకులా నిలుస్తున్న ఐక్యత పౌండేషన్ చైర్మన్,టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- విజయవంతంగా ముగిసిన సుంకిరెడ్డి(4,వ)కంటి వైద్య శిబిరం

**తలకొండపల్లి డిసెంబర్ 30(జనంసాక్షి):** ఐక్యత పౌండేషన్ లక్ష్యాల్లో భాగంగా పేద ప్రజలకు ఆరోగ్య భద్రత విషయంలో భరోసానివ్వాలనే సంకల్పంతోనే ఉచిత కంటి వైద్య సేవలను అందిస్తున్నామని ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మాడ్గుల మండల కేంద్రంలో గత తొమ్మిది రోజులుగా ఐక్యత పౌండేషన్,శంకర నేత్రాలయ చెన్నై వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై ప్రసంగించారు.ఐక్యత ఆరోగ్య భరోసా అనే కార్యక్రమంలో బాగంగా మేము నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు ఉచిత ఐ క్యాంప్,లు విజయవంతం గా నిర్వహించినట్లు పేర్కొన్నారు.మాడ్గుల,పరిధిలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో సౌకర్యవంతంగా ఏర్పాటు చేసి,అవసరమైన వారికి కంటి అద్దాలు ,ఖర్చుతో కూడుకున్న కంటి ఆపరేషన్లు ఉచితంగా అందించి, నిరుపే దలకు కంటి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ,భరోసానివ్వడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.గత తొమ్మిది రోజుల శిబిరానికి 5,500 మందికి పైగా శిబిరానికి హాజరవ్వగా,3,800 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు చేసి 2,600 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసినట్లు పేర్కొ న్నారు.అదేవిధంగా 143 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేశామని తెలిపారు.ఇప్పటి వరకు నియోజక వర్గ వ్యాప్తంగా 568 మందికి విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేశామని, 10వేల మందికిపైగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.మా ఈ క్యాంప్,ను సద్వినియోగం చేసుకున్న మాడ్గుల మండల మరియు పరిసర ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ,ప్రతి వ్యక్తికీ



దాదాపు కంటి సమస్యను తీర్చే ప్రయత్నం చేశామని మా ఈ ప్రయత్నం విజయ వంతం అయినట్లు భావిస్తున్నామని అన్నారు.ప్రజల ఆశీర్వాదంతో మా సేవలు ఇలాగే కొనసాగుతాయని,ప్రతి పేదవాడికి వైద్యం అనేది భారం కావొద్దని అందుకు తగ్గట్టుగా మేము మరిన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతామని తెలియజేశారు.ఈ సందర్భంగా... కంటి వైద్య శిబిరం సేవలు వినియోగించుకున్న ప్రజలు మాట్లాడుతూ.. ఇంత గొప్ప కార్యక్రమాన్ని పేద ప్రజల కొరకు మండలంలో ఏర్పాటు చేసి మా కంటి సమస్యలను తీర్చి,మాకు చూపును అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ,మాకు పెద్ద కొడుకుల అన్ని తానై వారి ఆపరేషన్లు చేయించాడని జీవితాంతం సుంకిరెడ్డి సేవలను మరువబోమని,వారికి ఎల్లప్పుడు తోడుగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,సుంకిరెడ్డి సుభాషిణి గార్లతో పాటు శంకర నేత్రాలయ వైద్యులు డా.అర్జీ రాజ్ కుమార్,రాజీవ్ కుమార్,ఇంచార్జ్ బాను ప్రకాష్ రెడ్డి,ఐక్యత పౌండేషన్ మాడ్గుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి,సభ్యులు నాగిళ్ల శివ,ఎరుకలి శివ,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి

### ఉత్తర ద్వార దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

**మల్కాజిగిరి డిసెంబర్ 30 (జనంసాక్షి):** ఆనంద్‌బాగ్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఏకాదశిని పురస్కరించుకుని ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వా మివారిని దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుండే ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు భారీగా క్యూలైన్లలో వేచి ఉన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి మూడు గంటల సమయం పట్టింది.స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలను తిలకించేందుకు భక్తులు పోటీ పడ్డారు.ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మారుమోగిపోయింది.భక్తుల రాకతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుం డా ఆలయ ఈవో రవీందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వయోవృద్ధులకు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ దర్శన ఏర్పాట్లు సాఫీగా సాగేలా పర్యవేక్షించారు.ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వెంకటరమణాచార్యులు, తులసి రమణాచా ర్యులు భక్తులకు



స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యూకె హౌస్ ఆఫ్ లార్డ్స్‌గా ఎంపికైన తెలంగాణ బిడ్డ

## ఉదయ్ నాగరాజుకు ఘన సత్కారం




**హైదరాబాద్ (జనంసాక్షి) :** యూకే పార్లమెంటు హౌజ్ ఆఫ్ లార్డ్స్ (రాజ్యసభ సభ్యులు )గా ఎంపికైన ఉదయ్ నాగరాజు నగరానికి చెందిన అనేకమంది ప్రముఖులు ఘనంగా సత్కరించారు.సుబేదారి ఆఫీసర్ క్లబ్ వేడుకల మందిరంలో సోమవారం నాడు ఉదయం ప్రముఖ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వరరావు, గణేశ్ సారథ్యంలో కన్నుల పండువగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయ్ మాట్లాడుతూ భారత సంతతికి చెంది తెలంగాణవాసుడై ఉదయ్ నాగరాజు యూకె చట్ట సభ హౌస్ ఆఫ్ లార్డ్స్ గా శాశ్వత సభ్యునిగా  ఎంపిక కావడం మన దేశానికి గౌరవం, మన సంతతి వారు విదేశీ చట్ట సభల్లో ప్రాతినిధ్యం పొందడం వల్ల అంతర్జాతీయ సంబంధాల మెరుగుపర్చడానికి అవకాశం ఏర్పడుతుంది. కఠోరమైన దీక్షతో పనిచేస్తే మాత్రమే అవకాశం ఏర్పడుతుందని ఆమె చెప్పారు. హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ హౌజ్ ఆఫ్ లార్డ్స్ గా ఎంపికైన ఉదయ్ నాగరాజు జీవిత సభ్యునిగా నిర్వహించే విధులపై వివరించారు. వరంగల్ పబ్లిక్ స్కూల్ పాఠశాల విద్యార్థిగా చిన్నతనం నుండే విద్యతో పాటు రాజకీలపై మంచి ఆసక్తి ప్రదర్శించేవారని తెలిపారు.సభలో ప్రసంగించిన అనేకమంది వక్తలు ఉదయ్ యూకెలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అభిలషించారు. అనంతరం ఉదయ్ నాగరాజుతో పాటు సతీమణి గౌరి సంప్రదాయాలను ఘనంగా సత్కరించారు. తాను నక్కల గుట్ట ప్రాంతంలో వుంటు వరంగల్ పబ్లిక్ స్కూలు,సెయింట్ పీటర్స్, పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించిన విషయం గుర్తు చేశారు. నాడు పాఠశాల టీచర్లు బోధించిన పలు అంశాలు విద్యాపరంగా మంచి విద్యార్థిగా అవకాశం ఇవ్వగ పి.వి.నరసింహారావు, సింగాపురం రాజేశ్వర్ రావు కుటుంబ సభ్యుల నేపథ్యం రాజకీయాలు కావడం తమ కుటుంబంతో బంధుత్వం తమ తండ్రి స్వర్గీయ హనుమంతరావు,పెద్ద నాన్న స్వర్గీయ రఘురామారావు ఎన్నికల సమయంలో ఆ కుటుంబాలకు ముఖ్య విషయాలలో  సేవలు అందించడ వల్ల చిన్ననాడే రాజకీయాల పట్ల ఆసక్తి పెరిగిందని తెలిపారు. రాంటెక్ లో ఇంజనీరింగ్ పూర్తిచేసిన తాను యూకెలో డబుల్ డిగ్రీ పొందిన తాను ఉద్యోగం చేస్తూ అక్కడి ప్రధాన రాజకీయ పార్టీల పనితీరును తెలుసుకొని లేబర్ పార్టీలో భాగస్వామ్యం కావడం, గత పదేళ్లకపై పార్టీ నిర్మాణం కొరకు క్రుషి తనకు పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేందుకు అవకాశం వచ్చింది. కాని స్వల్ప ఓట్ల ఆధిక్యతతో ఎన్నికల్లో ఓడినా నా సేవలు గుర్తించి అత్యున్నత పదవికి ఎంపిక చేసారని వివరించారు. ప్రతీ అంశంలో సతీమణి గౌరి ప్రోత్సాహం బంధుమిత్రుల సూచనలు సహకారాలు మరువ లేనివని తెలపారు. రాజరిక పాలన వున్న అక్కడి వ్యవస్ ప్రభువులకు ప్రభుత్వానికి మధ్య ముఖ్య విషయాలలో ప్రభుత్వం తరుపున హౌజ్ ఆఫ్ లార్డ్స్ సభ్యుల పాత్ర వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మదన్ మోహన్ పి.వి. శివకుమార్ పిన్న, ఎఫ్ఎల్ డీఐ జాతీయ అధ్యక్షుడు పి.వి.రావు, బిజెపి నేత రావు పద్మ అమరేందర్, ఐటిడిఏ మజీ  పివో చక్రధర్ రావు,రిటైర్డ్ జడ్జి కల్వల దేవి ప్రసాద్,కుడా మాజీ చేర్మన్ సుందర్ రాజ్,ఏఓయూ మాజీ ఉపకులపతి సీతారామారావు, లయన్ వెంకటరెడ్డి, మనోహర్ రావు,డా.శ్రీకాంత్, పింగిళి శరత్, డా.శిరీష్ ఇటుకాల మున్నా, బిల్డర్లు ప్రేమ్ సాగర్,రాజ్ కుమార్, చరణ్, విక్రమ్, కుడా ప్లానింగ్ అధికారి అజిత్ రెడ్డి ప్రభుతలు పాల్గొన్నారు.

# దేవనూరు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం

## దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు



**తాండూరు డిసెంబర్ 30(జనంసాక్షి):** దేవనూరు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేద్దా మని గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు పేర్కొన్నారు.మంగళవారం యాలాల మండలం దేవనూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ రేణుకా దేవి అధ్యక్షతన పంచాయితీ సెక్రటరీ పావని రెడ్డి ఆధ్వర్యంలో  సమావేశం నిర్వహించారు.మొదటి సారి ఏర్పా టు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు మాట్లాడుతూ గ్రామ అభివృ ద్ధే లక్ష్యంగా పనిచేద్దామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని దశల వారీగా పరిష్కరిద్దామని వెల్లడించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. త్వరలోనే గ్రామంలో డ్వాక్రా మహిళ భవనం మరియు వర్క్ వర్క్ షెడ్ , గోదాం నిర్మించడానికి స్థలం పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడ్క.మాధవి, వార్డ్ సభ్యులు వర్త్య.శ్రీనివాస్, గుడ్ల.చంద్రయ్య వంకజుట్టు.గోపాల్, చిన్నెల్లి.ప్రవీణ్ కుమార్, మెట్లి.మొగులమ్మ, కోటం.పకిరప్ప , బొడ్క.మాధవి, మైలారం.నర్సమ్మ,అదేవిధంగా ఈ గ్రామ సభ లో తాండూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆశన్న యువనాయకులు మంత్రి.వెంకటయ్య, సీనియర్ నాయకులు కిషన్ రావు, యువ నాయకులు మెట్లి.కృష్ణ, ,ఎంఆర్ పిఎస్ మండల అధ్యక్షులు మెట్లి.సూర్యప్రకాష్,హెచ్ గోపాల్, కృష్ణ,నర్సిములు అంబరయ్య పాల్గొన్నారు.

# రాబోయే జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీకి సిద్ధం

## దేవనూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ రావు దేశ్ ముఖ్



**తాండూరు డిసెంబర్ 30(జనంసాక్షి):** రాబోయే జెడ్పిటిసి ఎన్నికల్లో  పోటీకి సిద్ధంగా ఉన్నాన ని దేవనూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ రావు పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దేవనూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ రావు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మద్దతుతో జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేస్తానని వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీని బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయ డంకా మోగించడం ఖాయమని పైలెట్ రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే గెలవడం తథ్యమన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలన పై ప్రజలు విసుగు చెంది బిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల నేపథ్యంలో మరోసారి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ముక్తకంఠంగా తెలిపారు.పైలెట్ రోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా చూడడమే తమ ముఖ్యలక్ష్యం అన్నారు.

# ఘనంగా హరి ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు



**శంకర్ పల్లి,డిసెంబర్ 30(జనంసాక్షి):** మండలంలోని మహారాజ్పేట్ గ్రామ రెండవ వార్డ్ సభ్యుడు హరి ముదిరాజ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.హరి ముదిరాజ్ పుట్టినరోజు వేడుక సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి  పొడవుశ్రీనివాస్( గోపులారం మాజీ సర్పంచ్) పొడవు శ్రీనివాస్  హరి ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా శాలువా పూలమాలతో  సన్మానించి కేక్ కట్ చేయించారు ఈ సందర్భంగా పొడవు శ్రీనివాస్ మాట్లాడుతూ..హరి ముదిరాజ్ ప్రస్తుతం వార్డు మెంబర్ గా గెలుపొందగా ఇంకా రాబోయే రోజులలో రాజకీయంగా మరింత రాణించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. , ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని సంద ర్భంగా పేర్కొన్నారు.

# ముదిరాజ్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సర్పంచులకు ఘన సన్మానం



**తలకొండపల్లి డిసెంబర్ 30(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముదిరా జ్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభా రతిలో ముదిరాజ్ సర్పంచులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండలంలోని చౌదర్ పల్లి సర్పంచ్ మేరిగా భారతమ్మ గోపాల్,మాదాయ పల్లి సర్పంచ్ గుళ్ళ సుధాకర్,లను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ముదిరాజ్, శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,లు హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచులను మెమెం టో,శాలు వాతో సత్కరించారు.అన్ని రాజకీయపక్షాలకు అతీతంగా సామా జిక,ఐక్యతకు ప్రతీకగా ఈ సన్మాన సభ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక ముదిరాజ్ బిడ్డ రాజకీయంగా చైతన్యం కావలసిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, యు వజన కాంగ్రెస్ నాయకులు కాటిక నరేష్ ముదిరాజ్,  పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా ఎరువులు సమృద్ధిగా

## రైతులకు ఆందోళన అవసరం లేదు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 (జనంసాక్షి):** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో రైతులకు అవసరమైనంత యూరియా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ తెలిపింది. 30 డిసెంబర్ 2025 నాటికి జిల్లా వ్యాప్తంగా మొత్తం 756.43 మెట్రిక్ టన్ను ల యూరియా నిల్వలు ఉన్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి చంద్రకళ వెల్లడించారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ప్యాక్స్) వద్ద 111.105 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ లైసెన్స్ పొందిన ఫెర్టిలైజర్ డీలర్ల వద్ద 189.855 మెట్రిక్ టన్నులు, మార్క్‌ఫెడ్ బఫర్ స్టాక్‌లో 455.47 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వగా ఉందని ఆమె తెలిపారు. శామీర్‌పేట్, మేడ్చల్, మూడుచింతలపల్లి, ఘట్‌కేసర్, కీసర మండలాల్లోని ప్యాక్స్ కేంద్రాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతులు సమీపంలోని ప్యాక్స్ లేదా లైసెన్స్ పొందిన డీలర్లను సంప్రదించి తమ అవసరాలకు అనుగుణంగా యూరియా ఎరువులు పొందవచ్చని సూచించారు. జిల్లాలో యూరియా సరఫరాపై వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షణ చేపడుతూ, ఎలాంటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని ఆమె కోరారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## మర్పల్లి ఎస్సై రవూఫ్



**మర్పల్లి డిసెంబర్ 30 (జనంసాక్షి):** మండలంలో 31 డిసెంబర్ రాత్రి నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించుకునే వేడుకలను శాంతి యుతంగా నిబంధనలకు లోబడి జరుపుకోవాలని, ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వేడుకలు నిర్వహించుకో వాలని మర్పల్లి ఎస్సై రవూఫ్ మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా మర్పల్లి ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనాలను సీల్ చేయడం జరుగుతుందని అన్నారు. నూత న సంవత్సర వేడుకలకు గ్రామాలలో, ఫామ్ హౌస్ లో, ఎట్టి పరిస్థితు ల్లో ఎక్కడ కూడా డీజేలకు అనుమతి లేదని తెలిపారు. బహిరంగ ప్రదే శాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులకు కలిగిస్తే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త ఆలోచనలు, మంచి నిర్ణయా లతో, మండల ప్రజలు కొత్త సంవత్సరంలోకి  పెట్టాలని అన్నారు.

# మృతుల కుటుంబాలకు బివిజి ఫౌండేషన్ చేయూత

- మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం తో పాటు ప్రగాఢ సానుభూతి
- బి వి జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు డిసెంబర్ 30(జనంసాక్షి):** మృతుల కుటుంబాలకు బివిజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసి సానుభూతి తెలిపారు.మంగళవారం తాండూరు నియోజకవర్గంలో ని బషీరాబాద్ మండలం  జీవన్గి  గ్రామానికి చెందిన ఎనుముల రత్నప్ప అనారోగ్యంతో మృతి చెందాడు.అదేవిధంగా తాండూరు మండలం అంతారం గ్రామనికి చెందిన కోళ్ల శాంసన్ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మృతి చెందిన విషయాన్ని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు దీంతో వెంటనే స్పందించిన డాక్టర్ సంపత్ కుమార్ అంత్యక్రియల కోసం  ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యం.నరేష్ కుమార్, ఎనుముల మొగులప్ప, ఎనుముల బాలకృష్ణ, సికిలి రత్నప్ప, ఎనుముల తుల్జప్ప, ఎనుముల రమేష్, మరోగ్రామ నాయకులు ,మాజీ ఉప సర్పంచ్ జీవరత్నం , ఎయంసి మాజీ డైరెక్టర్ ప్రకాష్ , విజేందర్ జిపి మెంబర్ (జీవైఎఫ్ ఫౌండర్), యం వెంకట్ , ఎస్ పుటరాజ్ , టి దావీదు, పాల్గొన్నారు.